ప్రజాశక్తి

బుధవారం 26 జులై 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఒంగోలులో భారీ గజమాలతో లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న జనార్ధన్

లోకేష్‌కు అపూర్వ స్వాగతం

దామచర్ల ఆధ్వర్యంలో పూల వర్షం

5వ పేజీ

టీ తాగుతూ బైక్ మెకానిక్‌లతో మాట్లాడుతున్న లోకేష్

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు

'దేవరపల్లి' కేసులు ఎత్తేయాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు

4వ పేజీ

పోస్టర్ ఆవిష్కరణ

కొత్తపట్నం : మండల పరిధిలోని కె. పల్లెపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ సర్వేక్షణ లక్ష్యాలపై పోస్టర్ల జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. క్లాప్ మిత్రల ద్వారా ప్రతి గృహంలోని తడి, పొడిచెత్త సేకరణ మరియు ఎల్‌టిసిఎస్ డబ్ల్యుపిసిలో వాటి నిర్వహణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుజాత, ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, గ్రామ సర్పంచి వి. ఆనందరావు, రిసోర్స్ పర్సన్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి టి.మణిదీప్ సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లుపాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2023కు ఎంపికలు

ఒంగోలు సబర్బన్ : వచ్చేనెల 15న వైజాగ్‌లో నిర్వమిస్తున్న రాష్ట్ర స్థాయి 6వ సీనియర్, జూనియర్ పారా బ్యాడ్మింటన్ (దివ్యంగులు) ఛాంపియన్ షిప్ పోటీలు -2023కు సంబంధించి ప్రకాశం జిల్లాలో ఎంపికలు వచ్చేనెల 2 లోపు నిర్వహించనున్నట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం అధ్యక్షులు వి. సరస్వతి, సెక్రటరీ వి. రామస్వామి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన సీనియర్, జూనియర్ పారా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ కోసం 8919619046, 9390131777 సెల్ నంబర్‌లకు సంప్రదించాలన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రజంత్ బాషా

మాతృ మరణాలను అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాతృ మరణాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు.. మాతృ మరణాల పర్యవేక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బాపట్ల జిల్లా పరిధిలోని చీరాలలో ఓ గర్భిణి మృతి చెందడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణి మృతికి కారణాలపై ఆరా తీశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, ఆమెకు వైద్యం అందించిన డాక్టర్ల వివరాలు, కేర్ షీట్ నివేదికలను పరిశీలించారు. వైద్యాధికారులతో ఆయన చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలు బాపట్ల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కారాదన్నారు. అధికారుల పర్యవేక్షణ కొర వడితేనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతాయన్నారు. మహిళలు గర్భిణులుగా నమోదైన నాటి నుంచి వారిని ప్రభుత్వ యాప్‌లో ట్రాక్ చేయాలన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వైద్య సూచనలు, సలహాలు అందించాలన్నారు. చీరాలలో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ రామకృష్ణ, కమిటీని వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టండి : బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఓటరు జాబితాపై దృష్టి పెట్టాలని వైసిపి శ్రేణులకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దిశానిర్దేశం చేశారు. తన నివాసంలో నగరానికి చెందిన ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ నగరంలో ఓటర్ల జాబితాలు సవరణలు, కొత్త ఓట్ల చేర్పింపు కార్యక్రమం నిర్వహిస్తున్నందున పార్టీ క్యాడర్ అంతా ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, నగర కన్వీనర్ కటారి శంకర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి : ఎంపిపి

చెరుకుపల్లి : అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఎంపిపి రావర్లనరేంద్రకుమార్ కోరారు. అమృతలూరుమండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మాటా ్లడుతూ ప్రస్తుత వర్షా కాలంలో వ్యాధులు ప్రబల కుండా అధికారులు, వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి, వివిధ అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం గ్రామానికి చెందిన జెట్టి సురేష్ తండ్రి అచ్చయ్య అను నేను 2023 జులై నెల11వ తేదీన రామసముద్రం నుంచి త్రిపురాంతకం బస్సులో వెళుతుండగా బ్యాగ్ జారి క్రింద పడి పోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. అందులో యు255887 సీరియల్ నెంబర్ గల ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల లిస్టుతో పాటు టీసీ కూడా ఉంది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
జెట్టి సురేష్, తండ్రి అచ్చయ్య
రామసముద్రం గ్రామం
త్రిపురాంతకం మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 7287871083

ఇంటి ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా మార్టూరు మండలం వలపర్ల గ్రామం హై స్కూల్ రోడ్డు నందు నివాసం ఉండే తన్నీరు వెంకాయమ్మ భర్త కృష్ణమూర్తికి చెందిన ఇంటి నం.3-457, సర్వే నంబర్ 30, మార్టూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబర్ 321/2012తో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు వలపర్లలో జిరాక్స్ తీయు నిమిత్తం వెళ తుండగా పోయినవి. దొరికినవారు క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
శ్రీమతి తన్నీరు వెంకాయమ్మ
భర్త కృష్ణమూర్తి
వలపర్ల పోస్ట్, మార్టూరు (మం)
బాపట్ల జిల్లా
సెల్ : 9704130925

పబ్లిక్ నోటీస్

ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, మట్టిపాడు శివారు వేములపాడు గ్రామ డోర్ నెం. 4-8, గ్రామ నివాసి అయిన **లక్కెపోగు కృష్ణారావు** గారి కుమారుడు **అరుణ్‌కుమార్** గారు మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా పూర్వంలో దిగువ షెడ్యూల్ ఆస్తి నా క్లయింట్ తండ్రిగారైన **లక్కెపోగు కృష్ణారావుగారి** పూర్వీకుల వలన సంక్రమించబడి వార్ల అనంతరం నా క్లయింట్ తండ్రిగారికి వారసత్వమున సంక్రమించబడినది తదాది నా క్లయింట్ తండ్రిగారు ఆర్‌సిసి డాబా ఇంటిని నిర్మించియున్నారని తదుపరి నా క్లయింట్ తండ్రిగారి మరియు వారి సోదరులు, సోదరీమణులు సంతనూతలపాడు సబ్ రిజిష్టర్ వారి ఆఫీస్‌లో దస్తావేజు నెం. 2492/2023గా రిజిష్టర్ కాబడిన సెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా చెందజేసియున్నారని తదాది దిగువషెడ్యూల్ దాఖలా ఆస్థిపై నా క్లయింట్ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తూ ఉన్నారని, ఇప్పుడు నా క్లయింట్ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థిని **"కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్"** ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణము తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్థి గురించి గాని, హక్కులు గురించి గాని అభ్యంతరములు ఉన్నయెడల లిఖీతపూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీస్ ప్రచురించబడిన **(7) ఏడు దినముల లోపు** ఈ క్రింది సంతకందారుని సంప్రదించగలరు. గడువు తర్వాత వచ్చు అభ్యంతరములు మా క్లయింట్‌ను గాని, ఋణదాతను గాని భద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్థి: ప్రకాశం జిల్లా, ఒంగోలు రి.డి. యిలాకా సంతనూతలపాడు స.రి.యిలాకా సంతనూతలపాడు మండలం మట్టిపాడు (శి) వేములపాడు గ్రామ పంచాయితీ మట్టిపాడు (శి) వేములపాడు గ్రామ సర్వేనెం. 204 రులో డోరునెం.4-8 రు అసేస్‌మెంట్ నెం. 644 రుగా గల స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా యింటికి హద్దులు. **తూర్పు:** పంచాయితీ రోడ్డు, ఈదిశ 24 అ.లు. **దక్షిణం:** లక్కెపోగు జయచంద్ర గారి ఆస్థి సరిహద్దు, ఈదిశ 88.6 అ.లు. **పడమర:** పంచాయితీ రోడ్డు, ఈ దిశ 25.6 అ.లు. **ఉత్తరం:** లక్కెపోగు జయప్రకాష్ గారిఆస్తి సరిహద్దు, ఈ దిశ 87.8 అ.లు. ఈ హద్దులలోని విస్తీర్ణం 2178.92 చ.అ.లు లేక 242.10 చ.గ.లు లేక 202.39 చ.మీ.లు లేక 30 గదుల 183/4 చ.అ.లు స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించియున్న ఆర్.సి.సి. డాబా యిల్లు.

చల్లా వెంకటప్పారెడ్డి, అడ్వకేట్,
డోర్ నెం. 24-1-19, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్:98480 4499

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 648/2021

గొంట్లా లక్ష్మీదేవి అలియాస్ జి.లక్ష్మి దేవి ..వాది
ఎదిరి
తల్లపురెడ్డి ఆదెమ్మ ఇంకా ముగ్గురు ఇతరులు ..ప్రతివాదులు

టు,
4వ ప్రతివాది
తల్లపురెడ్డి అనూషా తండ్రి లేట్ పిచ్చిరెడ్డి,
ఓబులాపురం గ్రామం (పోస్టు), గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేది 24-08-2023 కి వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన ఉదయం 10-30 నిమిషాలకి పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మాణించబడునని ఇందుమూలముగా తెలుపడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 24-07-2023

ఇట్లు
శివపురం విజయ భాస్కరరావు,
అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. 9866391691

దావా సమను

అండర్ ఆర్డరు 5 రూల్సు 1&5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం.355/2022

సయ్యద్ రషీద్ అహ్మద్ ...వాది
వర్సెస్
సయ్యద్ జహీరాబి వగైరాలు .. ప్రతివాదులు

టు
3వ ప్రతివాది: సయ్యద్ షాజియా డాటర్ ఆఫ్ జాకీర్ హుస్సేన్, ముస్లిం, వయస్సు 26 స.లు సాకిన్: పీర్లమాన్యం, పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా

పైనెంబర్ దావా పరిహారములు పొందగోరి బాగపంపకముల కొరకు వాది మీపైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలు న్నచో తేదీ:10-08-2023న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

(**బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్**)

వాయిదా తేదీ:10.08.2023

సాధు కొండలరావు
వాది తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా
సెల్ : **9440432595**

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD

O.S. No. 4550 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti,
Hyderabad, rep.by its Manager&Authorized Officer,
...Plaintiff
AND
Sri.U.Nagaraju,
...Defendant

To
Sri.U.Nagaraju, S/o.U.Eshiya,
Aged about 36 Years, Occ: Contractor,
R/o. H.No.11-131, Thimma Samudram,
N.G.Padu, Prakasam Dist, A.P-523185.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of asum of Rs.1,80,894-97ps towards utilization of Credit card. The above mentioned Suitis posted for your appearance on 31-07-2023.In case of your failure to attend before the Court on 31-07-2023 at 10-30 A.M.either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

దావా నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No 8/2022

నల్లూరి చార్విక్ బీయింగ్ మైనర్ రిప్రజెంటెడ్ బై మదర్ మరియు గార్డెన్ నల్లూరి అనిత .....వాది
వర్సెస్
నల్లూరు హరిబాబు వగైరా .... ప్రతివాదులు

To
D2) నల్లూరు వంశీ కృష్ణ
తండ్రి హరిబాబు, హిందూ వయస్సు 44 సంవత్సరాలు, డోర్ నెంబర్4/29, మంగమూరు గ్రామం,సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన వాది పై నంబరు దావాన తనకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులలో భాగం ఉందని కోరుచూ మీపై బాగా పంపిణీ దావాను దాఖలు చేసుకుని ఉన్నారు, సదరు దావా పైకోర్టు వారి ఎదుట తేదీ 09-08-2023 కి మీ నోటీస్ నిమిత్తం వాయిదా అయిఉన్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను పై తెలిపిన కోర్టు వారు ఎదుట తేది09-08-2023 ఉదయం 10:30 కి హాజరు పడి మనవి చేసుకొనవలెను లేనియెడల మీ పరోక్ష మందు ఈ దావాను తీర్మానించెదరు అని తెలుసుకునేది

షెడ్యూల్

1)ప్రకాశం జిల్లా ఎస్.ఎన్.పాడు సబ్ రిజిస్ట్రీ ఎస్.ఎన్.పాడు మండలం మంగమూరు గ్రామ ఖాతా 574, సర్వే నెం. 27లో య 4.00 సెంట్లు కు హద్దులు
తూర్పు : నల్లూరి హరిబాబు భూమి
పడమర : అబ్బూరి వీరనారాయణమ్మ భూమి
ఉత్తరం : తక్కెళ్ళ చెంచయ్య భూమి
దక్షిణం : దక్షిణం తక్కెళ్ళ చెంచయ్య భూమి

2) ప్రకాశం జిల్లా ఎస్.ఎన్.పాడు సబ్ రిజిస్ట్రీ ఎస్.ఎన్.పాడు మండలం మంగమూరు గ్రామ సర్వేనెం. 27 లో య 3.00 సెంట్లుకు హద్దులు
తూర్పు : అబ్బూరి కోటేశ్వరరావు భూమి,
పడమర : నల్లూరి హరిబాబు భూమి,
ఉత్తరం : తక్కెళ్ళ చెంచయ్య భూమి,
దక్షిణం : తక్కెళ్ళ చెంచయ్య భూమి,

3) ప్రకాశం జిల్లా ఎస్.ఎన్.పాడు సబ్ రిజిస్ట్రీ ఎస్.ఎన్ పాడు మండలం మంగమూరు గ్రామం ఖాతా నెం. 574 సర్వేనెం. 218 లో య 0.06 సెంట్ల కు హద్దులు.
తూర్పు : డొంక,
పడమర : యర్రమనేని మల్లయ్య వగైరా భూములు,
ఉత్తరం : తక్కెళ్ళ సుభద్ర,
దక్షిణం : ఇతరుల భూములు.

4)ప్రకాశం జిల్లా ఎస్.ఎన్.పాడు సబ్ రిజిస్ట్రీ, ఎస్.ఎన్.పాడు మండలం మంగమూరు గ్రామం సర్వేనెం.241/3ఇంటి నెం. 4/29 విస్తీర్ణం 704 చదరపు గజాలు ఆర్ సి సి బిల్డింగ్ కు హద్దులు.
తూర్పు : బజారు,
పడమర : తక్కెళ్ళ పాపయ్య రంగయ్య ఇల్లు,
ఉత్తరం : అబ్బూరి కోటేశ్వరావు ఇల్లు,
దక్షిణం : పాతూరు సుబ్బారావు ఇల్లు

5)ప్రకాశం జిల్లా ఎస్.ఎన్.పాడు సబ్ రిజిస్ట్రీ ఎస్.ఎన్.పాడు మండలం పేర్నమిట్ట గ్రామ ఖాతా నెం.810 సర్వే నెం. 295 /1,లో య.3.30 సెంట్లకు హద్దులు.
తూర్పు : బత్తుల శేషిరెడ్డి,
పడమర : తక్కెళ్ళ సులోచన
ఉత్తరం : తాటి మాధవి లత
దక్షిణం : నల్లూరి సుబ్బారావు

6)ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రీ ఒంగోలు మండలం ముక్తి నూతలపాడు గ్రామం ప్లాట్ నెంబర్ 115 విస్తీర్ణం 14/1/2గదులు సర్వేనెంబర్ 253/2కుహద్దులు.
తూర్పు : 33అడుగుల బజారు ఈదిశ36 అడుగులు.
పడమర: దగ్గుమాటి సోమయ్య ఇతరులకు అమ్మిన స్థలం ఈ దిశ 36 అడుగులు,
ఉత్తరం : ప్లాట్ నెం. 116 దిశ 58 అడుగులు,
దక్షిణం : ప్లాట్ నెం. 114 ఈ దిశ 58 అడుగులు

7) ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రీ ఒంగోలు మండలం ముక్కినూ తలపాడు గ్రామం ప్లాట్ నెంబర్ 116 విస్తీర్ణం 14/1/2 గదులు సర్వే నెంబర్ 253/2 కు హద్దులు.
తూర్పు : 33 అడుగులబజారు ఈదిశ36 అడుగులు,
పడమర: ప్లాట్ నెంబర్ 127 ఈ దిశ 36 అడుగులు
ఉత్తరం:ప్లాట్ నెంబర్ 117 ఈ దిశ 58 అడుగులు,
దక్షిణం: ప్లాట్ నెంబర్ 115 ఈ దిశ 58 అడుగులు

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు తేది25.07.2023

ఇట్లు
కరణం వాసుదేవరావు
వాది తరపు న్యాయవాది
ఒంగోలు

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానము

జాగర్లమూడి గ్రామం. యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా

e-procurement Tender
NITNO.P1/1917719/2018 (TTD) Dt 10/03/2019

దేవాలయము, ముఖమండపము పునః నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in/వైబ్ సైట్ ను చూడగలరు.

ఇట్లు
M.శ్రీనివాసరావు
కార్యనిర్వహణాధికారి

శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం

జాగర్లమూడి గ్రామం. యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా

e-procurement Tender
NITNO.P1/1905451/2018 (TTD) Dt: 10/03/2023

దేవాలయము, ముఖ:మండపము పునః నిర్మాణము, ధ్వజస్థంబం ప్రతిష్ఠ కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in/వైబ్ సైట్ ను చూడగలరు.

ఇట్లు
M.శ్రీనివాసరావు
కార్యనిర్వహణాధికారి

మణిపూర్ ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చ

ప్రజాశక్తి-అద్దంకి

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడడం భరతమాతనే అవమానించి నట్లుగా ఉందని విశ్రాంత ఆర్‌జెడి యూ దేవపాలన అన్నారు. మణిపూర్‌లో మహిళలపై అకృత్యాలకు నిరసనగా మంగళ వారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బంగ్లారోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు మన్నం త్రిమూర్తులు, సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, పొనకా రామాంజనేయులు, పి తిరుపతిరెడ్డి, టీవీఎస్ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్జెడి యు దేవపాలన మాట్లాడుతూ స్త్రీలను అవమానించిన ఘటనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి దమనకాండలు జరగడం పట్ల ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నాయన్నారు. త్రిమూర్తు లు మాట్లాడుతూ మణిపూర్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం ఎందుకు నిలువరించ లేకపోతోందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులతోపాటు కళాకారులు కిరణ్, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పిసిహెచ్ కోటయ్య, హనుమయ్య, బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ పూనూరు ఆరోగ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన.. మేదరమెట్లలో ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మద్దిపాడులో నిరసన

మేదరమెట్ల: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దమనకాండ, మారణ హోమానికి వ్యతిరేకంగా మంగళ వారం మేదరమెట్లలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక యుటిఎఫ్ ఆఫీసు నుంచి బయలుదేరిన ర్యాలీ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ నిరసన కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ఇటువంటి దమనకాండను భారతదేశ చరిత్రలో ఎన్నడూ చూడలేదని, ఇటువంటి సంఘటనలను కనీసం ఖండించే స్థితిలో కేంద్ర ప్రభుత్వం కానీ, ఆ రాష్ట్ర ప్రభుత్వం గానీ లేవని, పేదలను అలుసుగా చూస్తూ అగ్రవర్ణాలు పేదలపై దాడి చేస్తున్న అంశాన్ని పరోక్షంగా ఆ ప్రభుత్వాలు సమర్థిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం ఈ సంఘటనలు ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ను కట్ చేయించి, ఆ రాష్ట్ర సీఎం వేరే దేశాలకు వెళ్లినటువంటి సంఘటన మన అందరికీ తెలిసిందే. పేద మహిళలను రక్షించలేని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించాలని, ఆ రాష్ట్ర ఇన్‌ఛార్జి మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం ముస్లిం మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, సిఐటియు బాధ్యులు ఎం సత్యమూర్తి, కెవిపిఎస్ బాధ్యులు కంచర్ల సురేష్ బాబు, చావా కోటేశ్వరరావు, చావ జయరావు, వై రవీంద్రబాబు, డి జయమ్మ, డి ప్రసాద్‌రావు, మాజీ సర్పంచ్ జజ్జన ఆనందరావు, పెద్ద సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు: మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన వారిని అరెస్టు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మద్దిపాడు బస్టాండ్ సెంటర్లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై మోడీ స్పందించక పోవడం దారుణం అన్నారు. మణిపూర్‌లో మహిళలపై హింస జరుగుతుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కాని, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు గాని ఖండించడం పోవడం శోచనీయం అని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేశారని, అడ్డువచ్చిన కుటుంబ సభ్యులను చంపేశారని అన్నారు. ఎన్ని చట్టాలు చేసినా దేశంలో రోజురోజుకూ మహిళలపై హింస పెరుగుతోందని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రైతు సంఘం మండల నాయకులు కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, మతోన్మాద దాడులు పెరిగాయని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాశిం, చిన్నా, ఉషా, శ్రీదేవి, రమాదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

బస్సు, టిప్పర్ ఢీ..

ఘాట్ రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండల పరిధిలోని శ్రీశైలం ఘాట్ రోడ్డులో తుమ్మలబయలు, చిన్నారుట్ల గూడేల సమీపంలో విజయవాడ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, శ్రీశైలం నుంచి దోర్నాల వెళ్తున్న టిప్పర్ మంగళవారం ఉదయం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనాల్లో ఉన్న వారికి స్వల్ప గాయాలు కావడంతో వారిని సమీపంలోని సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించి చికిత్సలు చేయించారు. ఢీకొన్న రెండు వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. శ్రీశైలం నుంచి దోర్నాల వస్తున్న వాహనాలను శిఖరం వద్ద, దోర్నాల నుంచి శ్రీశైలం వెళ్తున్న వాహనాలను గణపతి చెక్‌పోస్టు వద్ద నిలిపివేశారు. దోర్నాల ఎస్ఐ అంకమరావు ఆధ్వర్యంలో వాహనాలను పక్కకు జరిపించి ఎట్టకేలకు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేశారు. దీంతో ప్రయాణికులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

క్రైమ్ కార్నర్

హింసిస్తున్న భర్తపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అద్దంకి

అదనపు కట్నం తీసుకురావాలని హింసిస్తున్న భర్తపై భార్య ఫిర్యాదుతో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మండలంలోని పేరాయపాలెం గ్రామానికి చెందిన షేక్ హమ్మద్ షేక్ కరిష్మాను 2015లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. గత కొంతకాలం నుంచి వివాహేతర సంబంధం పెట్టుకొని భార్య కరిష్మాను హింసిస్తూ చిత్రహింసలు పెడుతూ అదనపు కట్నం రూ.2 లక్షలు పుట్టింటి నుంచి తీసుకురావాలని బాధలు పెడుతున్న భర్తపై భార్య కరిష్మా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఈ ఘటనపై ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బజాజ్ ఫైనాన్స్ కార్యాలయంలో చోరీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

స్థానిక కళాశాల రోడ్డులోని బాలజీ బజాజ్ ఆటో ఫైనాన్స్ అండ్ సేల్స్ షోరూమ్‌లో దుండగులు చోరీకి తెగబడ్డారు. సోమవారం అర్ధరాత్రి షోరూమ్ వెనుక వైపు ఉన్న తాళాలు పగులగొట్టిన దొంగల ముఠా స్పేర్ పార్ట్స్ రూమ్‌లోకి ప్రవేశించి అందులో ఉన్న 5 లక్షల నగదు, ఒక ల్యాప్‌టాప్, సీసీ కెమెరాల తీగలను కత్తిరించి తీసుకెళ్లారు.

ప్రతి రోజూ లాగే మంగళ వారం ఉదయం షోరూమ్ వద్దకు చేరుకున్న మేనేజర్ షేక్ ఇనాయతుల్లా ముందు వైపు ఉన్న షెట్టర్‌ను తీసి షోరూమ్‌లోకి వెళ్లగా లోపల సామాన్లు చిందరవందరగా పడి ఉండటంతో అనుమానం వచ్చి స్పేర్ పార్ట్స్ గదిలోకి వెళ్లి చూడగా అక్కడ క్యాష్ బాక్స్‌లో ఉండే నగదు కనబడలేదు. అలాగే సీసీ కెమెరాలకు సంబం ధించిన తీగలు, ల్యాప్‌టాప్ తదితర వస్తువులు కనిపించకపోవడంతో దొంగలు అపహరించు కుని పోయినట్లు గుర్తించి జరిగిన ఘటన గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో చోరీ జరిగిన షోరూమ్‌ను మార్కాపురం గ్రామీణ, రెండో పట్టణ ఎస్ఐలు ఎం వెంకటేశ్వరనాయక్, ఎం సువర్ణ పరిశీలించారు. ప్రకారం షోరూమ్ వెనుక వైపు నుంచి స్పేర్‌పార్ట్స్ గదిలోని ప్రవేశించి ఉండవచ్చునని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒంగోలు నుంచి వచ్చిన క్లూస్ టీం బృందం చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వేలిము ద్రలు సేకరించారు. షోరూమ్ మేనేజర్ షేక్ ఇనాయతుల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ ఎస్ఐ ఎం సువర్ణ తెలిపారు.

బొగ్గు లారీ బోల్తా పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొల్లూరు: ఇటుక పరిశ్రమకు బొగ్గుతో వచ్చిన లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం కొల్లూరు మండలం తురక పాలెంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రం కటక్ నుంచి ఏపి21 టిజె 2199 లారీలో ఇటుక బట్టీ యజమాని కృష్ణారెడ్డికి బొగ్గు తోకలవాని పాలెం పంచాయతీ తురకపాలెం గ్రామా నికి చేరుకుంది. ఈ బొగ్గును కిందికి కార్చేందుకు పోతార్లంక గ్రామానికి చెందిన పాలమాటి శంకరరావు(60), ఏసు, మాణిక్యరావు, పోతార్లంక వద్ద లారీ ఎక్కి వచ్చారు. తురకపాలెం రాగానే ఏసు, మాణిక్యరావు చిల్లరకొట్టులో కొను గోలు చేసేందుకు కిందికి దిగారు. శంకర రావు క్యాబిన్ పైన కూర్చొని ఉన్నాడు. లారీ మెరక నుంచి కిందికి గుంటలోకి బొగ్గును కార్చేందుకు వెళుతుండగా ఇరుకుగా ఉండి వర్షాలకు నానిపోయి ఉన్న రహదారి లోడుతో ఉన్న లారీ మట్టి కుంగి బోల్తా కొట్టింది. దీంతో క్యాబిన్‌పై ఉన్న శంకరరావు బొగ్గు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచా రం అందుకున్న పోలీసులు క్రేన్ ద్వారా లారీని పక్కకు తీసి మృతదేహాన్ని బయటి కి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు. మృతునికి భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బురదగా ఉన్న రహదారిపై 10 టైర్లు కలిగిన లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బోల్తా పడినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

మృతిచెందిన జనార్ధన్‌రావు

మోటార్ సైకిళ్లు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

రెండు మోటార్ సైకిళ్లు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొరిశపాడు మండలం రెడ్డిపాలెం వద్ద జరిగింది మంగళవారం సాయంత్రం పంగులూరు మండలం చందలూరు గ్రామానికి చెందిన పెండ్యాల జనార్ధన్‌రావు తన భార్యతో టీవీఎస్ ఎక్సెల్ మీద ఒంగోలు వెళుతూ ఉండగా, ఒంగోలు వైపు నుంచి వచ్చే మోటార్ సైకిల్ బలంగా ఢీకొనడంతో పెండ్యాల జనార్ధన్ రావు(60) అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొరిశపాడు స్టేషన్ ఎస్ఐ జీవీ చౌదరి సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు: కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. మాదక ద్రవ్యాలు నిరోధానికి డికాయ్ ఆపరేషన్ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. గడచిన మూడు నెలలలో 14 గంజాయి కేసులు నమోదయ్యాయన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ పని చేస్తోందన్నారు. కమిటీ పరిధిలో 14 బృందాలు జిల్లాలో డికాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా ఏర్పడిన నాటి నుంచి 96 గంజాయి కేసులు నమోదు కాగా, 2,728 కిలోల గంజాయిని ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసుల్లో 339 మందిని అరెస్టు చేశామని, 143 మందిపై ఎన్‌జి షీట్లు నమోదు అయ్యాయన్నారు. మరో ఐదుగురిపై పిడి చట్టం కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. బాపట్ల, చీరాలలో ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, కూలీలు, గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద పనిచేసే కూలీలు గంజాయిని వినియోగిస్తున్నారని చెప్పారు. అలాగే విద్యాసంస్థల వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించామని జిల్లా అదనపు ఎస్పీ పి మహేష్ కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలోకి ప్రవేశించే రైళ్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర రవాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు, ఆర్టీసీ కొరియర్ సర్వీసులపై నిఘా ఉంచాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులు, సంచుల తనిఖీ కోసం పోలీసులను నియమించాలన్నారు. జాతీయ రహదారి గుండా వివిధ వాహనాలలో గంజాయి రవాణా చేస్తున్నారని, మార్టూరు టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రత్యేక స్క్వాడ్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ పి మహేష్, డిఆర్ఓ కె లక్ష్మీశివజ్యోతి, బాపట్ల, చీరాల ఆర్డీవోలు జి రవీందర్, పి సరోజిని, సెబ్ అదనపు ఎస్పీ జి నరసింహారావు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మిర్చిలో శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని గుంటూరు లాం మిర్చి శాస్త్రవేత్త సివి రమణ సూచించారు. ఇంకొల్లు మండలంలోని గంగవరం మంచాల వెంకట్రామయ్య, రంగయ్య కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన మిర్చి రైతుల అవగాహన సదస్సులో రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిర్చి పంట సాగు విధానం, మిర్చి పంటలపై ఆశించే తెగుళ్లు, నల్ల తామర, చీడ పీడల నివారణ గురించి రైతులకు వివరించారు. గత రెండు సంవత్సరాలుగా మిర్చి పంట తెగుళ్లతో బాపట్ల జిల్లాలో మిర్చి రైతులు నష్టపోయారన్నారు. ప్రధానంగా ఇంకొల్లు మండలంలో అధికంగా సాగు చేసిన మిర్చి రైతులు అప్పులపాలైన సంగతి తమ దృష్టికి రైతు సంఘం తీసుకు వచ్చిందన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి

గంగవరంలో జరిగిన రైతు సదస్సులో మాట్లాడుతున్న గుంటూరు లాం ఫాం శాస్త్రవేత్త రమణ

కృష్ణయ్య రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కోరటంతో శాస్త్ర వేత్తల బృందం గంగవరం వచ్చామన్నారు. బాపట్ల జిల్లా ఉద్యాన శాఖ జెడిఎ పి జెన్నెమ్మ మాట్లాడుతూ విత్తన ఎంపిక సమయంలోనే రైతులు మంచి విత్తనాలు ఎంపిక చేసుకోవాలని అన్నారు. నర్సరీలు ఈపాటికే తనిఖీలు చేస్తున్నామని వివరించారు. ఎవరైనా నకిలీ నారు అమ్మినట్లు తమ పరిశీలనలోకి వస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ శాస్త్రవేత్తల సలహాలతో రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు వచ్చే విధంగా చూసుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సులు రైతులకు ఎంతో దోహదపడతాయని కృష్ణయ్య అన్నారు. గంగవరం వచ్చిన శాస్త్రవేత్తల బృందానికి రైతు సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సభకు బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తలపనేని రామారావు అధ్యక్షత వహించారు. సదస్సులో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అజయ్ కుమార్, పర్చూరు ఉద్యాన శాఖ అధికారి రవి ప్రకాష్, రైతు సంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, డాక్టర్ మంచాల రమేష్, బాచిన కోటేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

వెంకట సుబ్బయ్య స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

మండవ వెంకట సుబ్బయ్యకు నివాళి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

జమిందారీ భూములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు భూములు పంపిణీ చేసిన కామ్రేడ్ మండవ వెంకట సుబ్బయ్య 20వ వర్ధంతి మంగళవారం ఆయన స్వగ్రామం కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం ఆముదాలంక గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ భూ పోరాటంలో వెంకట సుబ్బయ్యతో పాటు ఆయన సోదరుడు మండవ వెంకట నరసయ్య కూడా పాల్గొన్నారన్నారు. అనేక నిర్బంధాలను ఎదిరించి పోరాటాలను జయప్రదం చేశారన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ వెంకట సుబ్బయ్యను ఆదర్శంగా తీసుకొని సిపిఎం సభ్యులు పని చేయాలని సూచించారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. వెంకట సుబ్బయ్య భార్య చిట్టెమ్మ పార్టీకి అండగా ఉండి పని చేశారని కొనియాడారు. తొలుత వెంకట సుబ్బయ్య, చిట్టెమ్మల చిత్రపటాలకు మండవ బలరామయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకులు ముమ్మనేని నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ, బిఎల్‌కె ప్రసాద్, మండవ రంగారావు, కె రామస్వామి, జి నాగరాజు, బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి నాగార్జున

జగనన్న సురక్షా శిబిరాలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన, భట్టిప్రోలు-2 సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయి. ఈ సందర్భంగా భట్టిప్రోలు-2లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందనడానికి జగనన్న సురక్ష కార్యక్రమమే నిదర్శనమన్నారు. పల్లెకోన గ్రామంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ దారా రవికిరణ్మయి, కోఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, సురేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ చినబుజ్జి, నాయకులు చెన్నయ్య, బాలాజీ పిచ్చయ్య శాస్త్రి, మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న సిఇఒ

పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు): ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జెడ్పి సిఇఓ మోహనరావు సూచించారు. నియోజకవర్గ కేంద్రం వేమూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయా మండలాల తహశీల్దార్‌లు, రాజకీయ పార్టీల నాయకులతో సిఇఓ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తిరిగి క్షుణ్ణంగా ఓట్ల పరిశీలన చేపట్టాలని అన్నారు. నూతన ఓట్లు నమోదుకు బిఎల్‌ఓలు సంబంధించి ధ్రువీకరణ పత్రంతో నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు ఎంఎల్ శ్రావణ్ కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, దుర్గ, మెహర్ కుమార్ తదితరులు ఉన్నారు.

టిడిపి కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి-కొల్లూరు

నివాళి అర్పిస్తున్న నాయకులు

కొల్లూరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బి బుల్లబ్బాయి అనారోగ్య సమస్యలతో మరణించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, బాపట్ల పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి బుర్రె జగన్ మంగళవారం బుల్లబ్బాయి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నరేంద్రవర్మ

లంచాలకు నిలయంగా ఎమ్మెల్యే ఇల్లు: నరేంద్రవర్మ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల ఎమ్మెల్యే ఇల్లే లంచాలకు నిలయంగా మారిందని బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ఆరోపించారు. మంగళవారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేంద్రవర్మ మాట్లాడారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అవినీతికి సంబంధించిన ఆధారాలు సైతం తమ వద్ద ఉన్నాయని అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన సభలో అవినీతికి మారుపేరుగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో లంచాలకు తావు లేకుండా చేశామని ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో అన్ని శాఖల అధికారులు, పార్టీ నాయకులు కుమ్మక్కై ప్రతి పనికి ప్రజల ముక్కుపిండి లంచాలు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా అవినీతి ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుస్తూ బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి నియోజకవర్గాన్ని అవినీతి కూపంగా మార్చిన ఘనత కోనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న రహదారులు, విద్యుత్, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు సంబంధిత శాఖలు సమన్వయంతో, అధికారుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయన్నారు. పట్టణంలో విద్యుత్ శాఖ స్తంభాలు ఉన్న చోటే డ్రైనేజీ కాలువలు తవ్వుతున్నారు. అధికారుల అవగాహనరాహిత్యానికి నిదర్శనం అన్నారు. పట్టణంలో జరిగే పనులను పర్యవేక్షించాల్సిన మునిసిపల్ కమిషనరు బాధ్యతలు మరచి ఎమ్మెల్యే సేవలో తరిస్తున్నారన్నారు. కోన రఘుపతి ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతూ సంపాదనే ధ్యేయంగా దోచుకుంటున్నారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకొంటున్న అధికారులు స్వామి భక్తి చాటుకొంటున్నారన్నారు. ఇకపై రోజుకొక సమస్యపై బాపట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని నరేంద్రవర్మ తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు తానికొండ దయబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపాల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, నాయకులు ఫరీద్ మస్తాన్, వెంకట్రావు, అంద్రేయ, సూరగాని శేఖర్, పల్లం జీవన్ పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిల సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

బిసిల ఆత్మ గౌరవాన్ని చాటడానికి ఈ నెల 27న యువగళం రథసారథి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సారథ్యంలో ఒంగోలులో జరిగే 'జయహో బిసి' సభను విజయవంతం చేయాలని టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఏలూరి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేపథ్యంలో ఈ నెల 27న ఒంగోలులోని గుంటూరు రోడ్ లో ఏ వన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా యువగళం పాదయాత్ర విడిది కేంద్రం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు జయహో బిసి సభ జరుగుతుందన్నారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్, బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషి తదితర అంశాలపై యువనేత లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారని ఏలూరి తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్నారని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి బీసీ సభకు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటికి ఒకరు చొప్పున ఊరు వాడ జయహో బిసి సభకు కదలాలన్నారు. బీసీ ఆత్మగౌరవ వేదిక జయహో బిసి సభ అని, యాదవ, రజక, వడ్డెర, నాయీ బ్రాహ్మణ, గౌడ, అగ్నికుల క్షత్రియ, పట్టపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, బిసి వర్గాల సోదరులందరూ తమ హక్కులను కాపాడుకునేందుకు, ఆత్మగౌరవాన్ని చాటేందుకు తరలివచ్చి తమ గళాన్ని వినిపించాలన్నారు. తెలుగుదేశం పార్టీతోనే బీసీల ఐక్యత బీసీల సమస్యల పరిష్కారం సాధ్యమన్నారు. బీసీ సోదరులకు రాజకీయంగా తెలుగుదేశం పార్టీ అండగా నిలిచి వారి ఉన్నతికి తోడ్పడిందని ఏలూరి తెలిపారు.

దేవరపల్లి కేసులను ఎత్తివేయాలి

ప్రజాశక్తి-పర్చూరు

మండలంలోని దేవరపల్లి దళితుల భూములకు సంబంధించి తమపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పి మధు డిమాండ్ చేశారు. దేవరపల్లి దళితుల భూములకు సంబంధించిన కేసులో బాపట్ల జిల్లా పర్చూరు కోర్టుకు ఆయన మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ కాలంలో నీరు-చెట్టు కింద దేవరపల్లిలోని క్రిష్ణరాజుకుంటలోని దళితుల సాగు భూములను బలవంతంగా తవ్వారని చెప్పారు. దీనిని అడ్డుకున్న తమపై అప్పటి ప్రభుత్వం అక్రమంగా 8కేసులు బనాయించారని ఆరోపించారు. తమపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. ఈ ప్రభుత్వ విధానాలతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అక్రమ కేసులు ఎత్తివేసేందుకు వైసిపి ప్రభుత్వం గతంలో సానుకూలంగా స్పందించినట్లు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై వెంకటేశ్వరరావు, పెంట్యాల హనుమంతరావు, ఎం వసంతరావు, కంకణాల ఆంజనేయులు, పి కొండయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, కెవిపిఎస్ నాయకులు బి రఘురాం, ఎన్ బాబురావు, ఎన్ వెంకట్రావు, ఎ బాలకోటయ్య, జయంతిబాబు, జి ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

సిపిఎం రాష్ట్ర నాయకులు పి మధు

మణిపూర్‌లో మారణహోమాన్ని ఆపాలి

పలు చోట్ల కొవ్వొత్తులతో ర్యాలీ

ఒంగోలులో నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, హింసకాండ, మారణహోమాన్ని అరికట్టి శాంతిని నెలకొల్పాలని కార్మిక, కర్షక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీతో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాల అంజయ్య, కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు నివసించే ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను కాజేసేందుకు కార్పొరేట్ శక్తులు, మతోన్మాదులు కలిసి గిరిజనులను వారి నివాస ప్రాంతాలకు దూరం చేసే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. మోడీ ప్రభుత్వం అధికారాన్ని దక్కించు కోవడానికి, పాలనను సుస్థిరం చేసుకోవడానికే నరమేధం చేస్తుందన్నారు. మూడు నెలల కాలంలో 164 మంది చనిపోయారని, 300కు పైగా చర్చిలు నేలమట్టం చేసినట్లు ప్రభుత్వ అధికారిక లెక్కలే చెబుతున్నాయన్నారు. ఈ ఘటనకు భాద్యత వహిస్తూ ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి.కల్పన, నగర కార్యదర్శి టి. మహేష్, నాయకులు తంబి శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ జిల్లా నాయకులు చిరంజీవి, ఉదయ్ కుమార్, మున్సిపాలిటీ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, ఆటో యూనియన్ అధ్యక్షుడు దాసరి రమేష్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు అనూష ,ఆశా బీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, జిల్లా నాయకులు వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకుడు పి.కిరణ్ పాల్గొన్నారు **ఒంగోలు సబర్బన్** : మణిపూర్ ఘటనకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని, అక్కడ సిఎం రాజీనామా చేయాలని, గిరిజనులపై దాడులు ఆపి, శాంతి పద్దతులు నెలకొల్పాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేష్ (సిఐటియు) నగర వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మణిపూర్ బాధితులకు మద్దతుగా యూనియన్ ఆధ్వర్యంలో కొత్తపట్నం బస్టాండ్‌లో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ మణిపూర్‌లో మైత్రిలు, హిందులకు, కుకీలు అనే గిరిజన తెగల మధ్య కొంతకాలంగా రిజర్వేషన్ల కోసం పోరాటాలు జరుగుతు న్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరవు, నగర కార్యదర్శి రత్నకుమారి, కార్మికులు పాల్గొన్నారు. .**సిఎస్ పురంరూరల్ :** మణిపూర్ ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. మణిపూర్ గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, జి.లక్ష్మయ్య, కరిముల్లా, నరసింహులు, అజీజ్ బాషా, ఏసుదాసు పాల్గొన్నారు **చీమకుర్తి :** మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న హత్యా, అత్యాచారాలను, గిరిజనులు, మైనార్టీలపై జరుగుతున్న హింసా కాండను అరికట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. తొలుత మున్సిపల్ కార్యాలయం ఎదుట కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పూసపాటివెంకటరావు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దోమలపుల్లయ్య, కార్యదర్శి నాగరాజు, కెవిపిఎస్ మండల కార్యదర్శి రామారావు, సిఐటియు నాయకులు ఓబులేషు, నాగయ్య, కోటేశ్వరరావు, పద్మ, శ్రీను, వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, పులి ఓబులరెడ్డి, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, మాదాల నరసింహా రావు, అక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రావూరి వెంకటరావు,వేమా కొండయ్య పాల్గొన్నారు. **పొదిలి:** మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలకు, హింసాకాండకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ డిమాండ్ చేశాడు. మణిపూర్‌లో అమానుష అకత్యాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొదిలి మండల కార్యదర్శి బి.కోటేశ్వ రావు, నాయకులు ఎ.వెంకట్రావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్.తిరుపతయ్య ,కె.చెన్నకేశవులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం** : మణిపూర్‌లో మారణ హోమాన్ని ఖండిస్తూ పాస్టర్ల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం నాయకులు విజయకుమార్, సాలెంరాజు, సుందర్‌రాజు, గురవయ్య, ఆశీర్వాదం, ప్రసాద్, కోటయ్య పాల్గొన్నారు. **టంగుటూరు :** మణిపూర్ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేసుపోగు మోజెస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టంగుటూరి రాము డిమాండ్ చేశారు. మణిపూర్ అల్లర్లకు వ్యతిరేకంగా ప్రజా సంఘాల నాయకులు స్థానిక బొమ్మల సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పి. రవికుమార్, మీరాస్, వేజెండ్ల సింగయ్య, మల్లాల యానాది, శ్రీనివాస్, నారాయణ, పాపారావు, షేక్ బుడే, బాబూరావు, పేరాబత్తిన శ్రీను పాల్గొన్నారు.**హనుమంతునిపాడు :** మణిపూర్‌లో హింసను ఆపి బాధ్యులపై చర్య తీసుకోవాలని కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ ఈ కార్యక్రమమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు, గ్రామీణ వైద్య సంఘం నాయకులు ఎ. వినయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఏలియా, వెలుగొండయ్య, యువజన సంఘం నాయకులు మార్కు, కెవిపిఎస్ నాయకుడు కత్తి ఏబు, ఉపాధి కూలీల సంఘం నాయకులు ఏసేపు కాంతారావు, రాములు, నాగులూరి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు కె. వెంకటేశ్వర్లు అంకయ్య పాల్గొన్నారు. **దర్శి :** మణిపూర్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. మణిపూర్ బాధితులకు మద్దతుగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.హనుమంతరావు, సిపిఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కరుణానిధి, ఎఐఎస్ఎఫ్ దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

లోకేష్‌కు అపూర్వ స్వాగతం

దామచర్ల ఆధ్వర్యంలో పూల వర్షం

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

అభిమాని ఇచ్చిన నాగలితో లోకేష్

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న చిన్నారులు

ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఒంగోలు నగరానికి చేరుకుంది. పాదయాత్రకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. సంతనూతలపాడు నియోజకవర్గం లోని పేర్నమిట్ట నుంచి ఒంగోలు డెయిరీ వద్దకు చేరుకున్న నారా లోకేష్‌కి దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అపూర్వ స్వాగతం పలికారు. క్రేన్ సాయంతో నారా లోకేష్‌కు గజమాల వేసి సన్మానించారు. లోకేష్‌పై తెలుగు మహిళలు పూల వర్షం కురిపించారు. దారి పొడవునా నారా లోకేష్‌కి స్వాగతం పలుకుతూ దామచర్ల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఫ్లెక్సీలు కటౌట్‌లు ఏర్పాటు చేశారు. మహిళలు గుమ్మడి కాయలతో నారా లోకేష్‌కి దిష్టి తీసి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. తెలుగు యువత నాయకులు బైక్‌లతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు బిఎన్. విజయకుమార్, డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజి, మంత్రి శ్రీనివాసరావు, వైవి.సుబ్బారావు, కామేపల్లి శ్రీనివాసరావు, పంగులూరి శ్రీకాంత్, మేడికొండ మోహన్‌రావు, శ్రీ ప్రసన్న చెన్నకేవస్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు పాలపర్తి లక్ష్మీనారాయణ, పోలవరపు వెంకట్రామయ్య, నలమోతు బాలగంగాధర్, వి.శేషం రాజు, కొఠారి నాగేశ్వరావు, దాయనేని ధర్మ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసులు, నావూరి కుమార్, నండూరి చంద్ర, షేక్ కఫిల్ బాషా, బండారు మదన్, నాళం నరసమ్మ, గంగవరపు పద్మావతి, బీరం అరుణారెడ్డి, నిడమానూరి పావని, మండవ లావణ్య, గోన మేరీ రత్నకుమారి, ఆరె రత్నకుమారి, కేశన శేషమ్మ, పసుపులేటి సునీత, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, కొక్కిలిగడ్డ లక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో ముగిసిన పాదయాత్ర

ఒంగోలు కలెక్టరేట్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతనూతలపాడు నియోజకవర్గంలో చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారంంఎ ముగిసింది. సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఏర్పాట్లు చేశారు. లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. లోకేష్ విడిది చేసిన క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీలు దిగేందుకు యువతీ, యువకులు ఉత్సాహం చూపారు.

లోకేష్ ను కలిసిన సంతనూతలపాడు గ్రామస్తులు

సంతనూతలపాడు గ్రామస్తులు లోకేష్‌ను కలిసి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. దీంతో లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చినా తర్వతా నిలిచిపోయిన మంచినీటి ప్రాజెక్టు పనులను పూర్తిచేస్తామని, ఇంటింటికీ కుళాయి అందజేసి తాగనీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్

బైక్ మెకానిక్స్‌తో చిట్‌చాట్

సంతనూతలపాడు నియోజకవర్గం బైక్ మెకానిక్స్‌తో నారా లోకేష్ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా మెకానికులు బిఎస్ 5, బిఎస్ 6 ఇంజిన్లు వస్తున్నాయని, వాటిని మరమ్మతు చేయటం తెలియటం లేదన్నారు. తమకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని, కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి తగినట్లుగా టెక్నాలజీ అధునాతన పనిముట్లు అందించాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా లేదా పార్ల మెంట్ ని యూనిట్ గా తీసుకొని బైక్ రిపేర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

లోకేష్ ను కలిసిన మంగమూరు గ్రామస్తులు

మంగమూరు గ్రామస్తులు యవనేత లోకేష్‌ను కలిసి తమ గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఒంగోలు- మంగమూరు రోడ్డులోని నల్లవాగుపై బ్రిడ్జి నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి సురక్షితమైన తాగునీరు అందిస్తాం. నల్లవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతు ద్రోహి మోడీ

- 30న కర్షక కార్మిక రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు



మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు, మహిళలు, ప్రజల పట్ల ద్రోహిగా ప్రధాని నరేంద్ర మోడీ మారారని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ధ్వజమెత్తారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు, రైతు కూలీ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ వ్యవసాయ రంగం పట్ల రైతులు, రైతు కూలీల పట్ల చిన్న చూపుతో ఉన్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను అమలులోకి తెచ్చేందుకు దొడ్డి దారిన ప్రయత్నించారన్నారు. గ్రహించిన రైతులు ఏడాది పాటు ఢిల్లీ నగరం చుట్టూ ధర్నాలు నిర్వహించి మహోద్యమం నడిపారన్నారు. తలొగ్గిన మోడీ దేశ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పడంతో పాటు, మూడు చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారన్నారు.

స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తాను, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు దాని చట్టబద్ధత చేస్తాను, ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలను ఆదుకుంటాను, 2022 విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకుంటాను రాతపూర్వకంగా హామీ ఇచ్చారన్నారు. ప్రధాని ఇచ్చిన హామీలను ఏడాదిన్నర గడుస్తున్నా ఒక్కదాన్ని అమలు చేయలేదన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలలో మూడవదైన నిత్యావసర వస్తువుల ధరల పెంపు వల్ల దేశంలోని చిరుద్యోగులు పట్టణ ప్రాంత పేదలు మధ్యతరగతి ప్రజలు నానా ఇబ్బందులు పడతారన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు దోచి పెట్టేందుకే మూడు నల్ల చట్టాలను ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చారన్నారు. దేశంలో 88% గా ఉన్న రైతులు, రైతు కూలీలు, కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారు. వందల సంవత్సరాలుగా కార్మికుల పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారు, దీంతో కార్మికులు యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కులను కూడా కోల్పోయారన్నారు. దేశం నుండి ప్రజా రైతు వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు కిసాన్ సంయుక్త మోర్చా కంకణం కట్టుకుందన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సంయుక్త కిసాన్ మోర్చా పోరాటం చేస్తుందని, ఈ నెల 30వ తేదీన విజయవాడ నగరంలో నిర్వహించే కర్షక కార్మిక సదస్సుకు వేలాదిమందిగా కర్షకులు, రైతు కూలీలు, కార్మికులు, పట్టణ ప్రాంత పేదలు, మధ్యతరగతి ప్రజలు, పేదలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో కేరళ తరహా రైతు విమోచన చట్టాన్ని అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చి అన్నీ రైతులను కౌలు రైతులకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు నాయకులు ధూళిపాళ్ల వీరనారాయణ మాట్లాడుతూ మిర్చి పత్తి రైతులకు ఫసల్ బీమా వర్తింపు విషయం తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. దీన్ని రైతులకు ఉపయోగపడే విధంగా, ప్రకృతి విపత్తుల నుండి కాపాడే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హనుమా రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మీటర్లకు విద్యుత్ మీటర్లు బిగించే ఆలోచనలను విరమించుకోవాలన్నారు. ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యమై దేశం నుండి బిజెపిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి మాట్లాడారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.నాగరాజు, పిడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు నాంచార్లుతో పాటుగా పలువురు ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.1.98 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్ద దోర్నాల పట్టణంలో కళ్యాణ మండపం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపారు. శ్రీశైల ముఖ ద్వారంగా పేరున్న ఇక్కడ ఈ రెండింటి ఆవశ్యకతను మంత్రి అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో దేవదాయ శాఖ కమిషనర్ శ్రీశైలం దేవస్థానం నిధుల నుంచి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ. 1.98 కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 1.26 కోట్లను మంజూరు చేస్తూ తక్షణమే పనులు చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేస్తూ జీవో జారీ చేశారు. దీంతో పట్టణంలో కళ్యాణ మండపం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి సురేష్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

విమలమ్మకు మంత్రి నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం

వినుకొండ విమలమ్మ (ఫైల్)

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వ్యక్తిగత సహాయ కార్యదర్శి వినుకొండ శ్యామ్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి వినుకొండ విమలమ్మ (70) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విమలమ్మ భౌతికకాయానికి మంత్రి డాక్టర్ సురేష్, పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

మానసిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

విద్యార్థులు మానసిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ సైక్రియాట్రిస్టు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె. చంద్రశేఖర్ తెలిపారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు జిల్లా మానసిక వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మానసిక వ్యాధులు, వాటి నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ మానసిక వత్తిడి, వ్యక్తిగత నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మానసిక కౌన్సిలింగ్ నిపుణులు ఏడుకొండలు, కో ఆర్డినేటర్ అనిల్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం. శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, ఇసిఇ విభాగాధిపతి రాజశేఖర్, హెల్త్‌వాచ్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

జోగి రమేష్‌పై జనసైనికుల ఆగ్రహం

ప్రజాశక్తి-రేపల్లె

జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సినీ నటుడు పవన్ కళ్యాణ్‌పై మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు అసభ్యకరంగా ఉన్నాయని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోగి రమేష్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతి రాజధాని కోసం రైతులు ఇచ్చిన భూములను కోర్టు ఆదేశాలు లేకుండా పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వడం మోసపూరితమని అన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడే మంత్రులను, చేతకాని పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బత్తుల మల్లి, రాజశేఖర్, పరిశా పవన్ కళ్యాణ్, తోట వెంకట్, చందు, కొలగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-దొనకొండ

చిన్న తరహా పరిశ్రమల పార్క్‌ను పరిశీలిస్తున్న జివి.కొండారెడ్డి

దొనకొండ పారిశ్రామిక కేంద్రానికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి విమర్శించారు. దొనకొండలో పరిశ్రమలకు కేటాయించిన భూములు, ఎపిఐఐసి ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టి నిరుపయోగంగా ఉన్న చిన్న తరహా పరిశ్రమల పార్క్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ 2014 మొదటి అసెంబ్లీ సమావేశాల్లో దొనకొండ ప్రాంతంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని ఆ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించారన్నారు. అనంతరం దాని గురించి పట్టించుకోలేదని విమర్శించారు. వెనుకబడిన దొనకొండ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, పేదలకు ఉపాధి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే పరిశ్రమలు ఏర్పాటే శరణ్యమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దొనకొండలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే స్థానికులతో కలిసి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, సిపిఎం దర్శి డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనీల్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సురేష్

ప్రజాశక్తి-త్రిపురాంతకం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో ప్రజలు సంతృప్తి చెందుతున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం దూపాడు గ్రామంలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జోరు వానలోనూ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు విని అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలను అమలు చేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎన్నికల హామీలను నూరు శాతం అమలు చేయడం వల్లే పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సిపీ జెండా ఎగురవేసి జగనన్న రుణం తీర్చుకుందామని పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్ల సుబ్బారెడ్డి, జడ్పిటిసి మాకం జాన్‌పాల్, వైసిపి మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, సర్పంచ్ ఎరిబెర శైలజ, వైసిపి నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి సత్యనారాయణ

మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా శిరీష

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు)

వేమూరు వ్యవసాయ మార్కెటింగ్ నూతన కమిటీ నూతన చైర్మన్‌గా కొల్లూరు గ్రామానికి చెందిన ఉప్పు శిరీషతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ చైర్ పర్సన్‌గా కొల్లూరుకు చెందిన చలంచర్ల కనకదుర్గ, జంపనికి చెందిన షేక్ ఖాజాజిలు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో చైర్మన్‌తో పాటు మరో 11 మంది కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన మార్కెటింగ్ కమిటీ అన్ని విధాలా రైతులకు అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. రైతుల కోసం ఏర్పాటు చేయబడిన మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, ఎంపిపి మోహనరావు, జెడ్పిటిసి గాజుల హేమంత, పిఎసిఎస్ అధ్యక్షులు భానుప్రసాద్ ఉన్నారు.

టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి : సిపిఎం

- గృహ ప్రవేశాల ముహూర్తం ఎప్పుడో చెప్పాలి...
- జాప్యం చేస్తే లబ్ధిదారులతో కలిసి ఉద్యమం
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

టిడ్కో గృహాల గురించి తెలుసుకుంటున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి-మార్కాపురం

పేదల కోసం నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, త్వరగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు. నిర్మాణంలో జాప్యం కొనసాగిస్తే వచ్చే సెప్టెంబర్‌లో లబ్ధిదారులతో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. అక్కడ జరుగుతున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండారెడ్డి మాట్లాడారు. జిల్లాలో 22వేల టిడ్కో గృహల నిర్మాణం జరుగుతుందన్నారు. జిల్లా నుంచి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మున్సిపల్ శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని, జిల్లాలోని టిడ్కో ఇళ్లను తొలిదశలో నిర్మించుకోలేక పోయారన్నారు. రెండవ దశలోనైనా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కాపురంలో 4.620 టిడ్కో గృహాలు మంజూరు కాగా కేవలం 912 గృహాలు మాత్రమే నిర్మించినట్లు తెలిపారు. ఇంకా ఇల్లు లేని పేదలు ఉన్నారన్నారు. టిడ్కో ఇళ్ల ప్రదేశంలో సరైన రహదారులు లేవన్నారు. ప్రస్తుత వర్షాలకు అక్కడ నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పనులు సైతం నిలిచిపోయాయన్నారు. సిపిఎం బృందంలో డి.సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, డికెఎం రఫి, జవ్వాజి రాజు, కట్టా సుబ్బారావు, ఏనుగుల సురేష్‌కుమార్, ఒర్సు ఏడుకొండలు, జె.నాగరాజు, పోలిశెట్టి కొండయ్య ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న రాక్‌వెల్ స్కూల్ డైరెక్టర్లు

ప్రతిభ చాటిన రాక్‌వెల్ విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 16న విజయనగరంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాక్‌వెల్ స్కూల్ విద్యార్థులు సాద్విక, నిఖిల్, హిమ వర్షిణి, పార్థు పాల్గొన్నారు. బాలుర 152 సెంటీ మీటర్ల విభాగంలో నిఖిల్, బాలికల 164 సెంటీ మీటర్ల విభాగంలో కె.సాత్వికరెడ్డిలు బంగారు సాధించారు. అదేవిధంగా లక్నోలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లోనూ పాల్గొని విజేతలుగా నిలిచారు. విజేతలను, కోచ్ ముఖేష్‌కుమార్‌ను రాక్‌వెల్ స్కూల్ చైర్మన్ వెన్నా పోలిరెడ్డి, డైరెక్టర్లు వెన్నా నాగార్జునరెడ్డి, ఎస్.సింధుజ, సిబ్బంది మంగళవారం అభినందించారు.

రాష్ట్ర ఉపకార్యదర్శిగా ధూళిపాళ్ల మురళి

ప్రజాశక్తి-కనిగిరి

అర్చకపురోహిత సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న కనిగిరి పట్టణానికి చెందిన ధూళిపాళ్ల మురళి ఆసంఘ రాష్ట్ర ఉపకార్యదర్శిగా తిరుపతిలో జరిగిన సమావేశంలో ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్చకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులను గుర్తించి రూ.15వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయటంతో పాటు, వృద్ధాప్యంలో ఉన్న బ్రాహ్మణులకు సహకారం అందించి ఆదుకోవాలన్నారు. అనంతరం మురళిని కనిగిరి బ్రాహ్మణ మహాసభ నాయకులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు అభినందించారు.

లక్ష్య సాధనతో విజయం సొంతం

ప్రజాశక్తి-కనిగిరి

లక్ష్యసాధనతో విజయం సొంతం చేసుకోవచ్చని కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఉషారాణి తెలియజేశారు. కళాశాల 39వ వార్షికోత్సవ వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాలలో విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని అందుకు తగిన విధంగా ఉద్యోగాలు పొందేలా అవకాశాలను, శిక్షణను విద్యతోపాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.రమణారెడ్డి, డిగ్రీకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబాలకృష్ణ, డి.జయకుమారి, బి.రమేష్‌బాబు, కె.శ్రీనివాసులు, కె.నరేష్‌రాజు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జరుగుమల్లిలో విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి, జరుగుమల్లి

మండల కేంద్రమైన జరుగుమల్లి విద్యుత్ సెక్షన్ కార్యాలయం నందు మంగళవారం విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ అదాలత్‌కు విద్యుత్ శాఖ కందుకూరు డిఈ వీరయ్య, ఒంగోలు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె.సుబ్బారావు, శింగరాయకొండ ఎడిఈ యుగంధర్, జరుగుమల్లి ఎఇ గుంజి హర్దీష్, జరుగుమల్లి సెక్షన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వినియోగదారులు హాజరయ్యారు. ఈ అదాలత్‌కు మండలంలోని పైడిపాడు గ్రామ సర్పంచి నాగినేని భాస్కర చౌదరి తమ గ్రామానికి లైన్‌మెన్ కావాలని అర్జీ ఇచ్చారు. ఈ సమస్యను పై అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని వారు తెలిపారు. విద్యుత్ అదాలత్‌కు వినియోగదారుల నుంచి 11 అర్జీలు రాగా అందులో 10 సమస్యలను పరిష్కరించారు.

బురదమయంగా ఉన్న పాములపల్లికి వెళ్లే దారి

చినుకు పడితే చిత్తడే ఇబ్బందిగా మారిన రహదారి

ప్రజాశక్తి - గిద్దలూరు

పట్టణంలోని పాములపల్లె రోడ్డు, సత్యనారాయణ టాకీస్ వద్ద, నల్లబండ బజార్ రోడ్డులు ప్రస్తుతం పడుతున్న వర్షాలకు దారుణంగా మారాయి. ఈ రహదారుల్లో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, వఅద్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక రాత్రి సమయాల్లో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నాము స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి సీసీ రోడ్డు మంజూరు చేయాలనీ పలువురు ప్రజలు కోరుతున్నారు.

విరాళం అందిస్తున్న శిద్దా ప్రతినిధి సుబ్బారావు

రూ.75 వేల విరాళం అందజేత

ప్రజాశక్తి-పొదిలి

దర్శిలో యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ నిర్మాణానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే శిద్దా రాఘవరావు రూ.75వేలు విరాళాన్ని అందజేశారు. శిద్దా ప్రతినిధులు మందాడి సుబ్బారావు, కంచర్ల శ్రీను మంగళవారం యుటిఎఫ్ నాయకులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట రామిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎం.శ్రీను, నాయకులు ఖాశింవలి, వెంకటేశ్వర్లు, చెంచయ్య, జెవివి నాయకులు సుధాకర్, ఎ.రామారావు, కమ్మ శ్రీను, బి.రామాంజనేయులు, కె.మాలకొండయ్య, బి.కోటిరెడ్డి, రమణారెడ్డి, కె.విజయ భాస్కర్, విజయ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చలికోట్లు పంపిణీ

ప్రజాశక్తి-పొదిలి

భవిత పాఠశాలలోని విద్యార్థులకు కీర్తిశేషులు గుడిపూడి మోజెస్ జ్ఞాపకార్థం వారి కుమారుడు మైఖేల్ ఆధ్వర్యంలో చలికోట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన చలికోట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంఇఒలు శ్రీనివాసులు, నాగలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు చలికోట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, షహీదాబేగం, సిఆర్‌పి సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణాలు నిలిపే 'రక్తదానం'

రక్త దాతలకు పత్రాలు ఇస్తున్న కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

ప్రజాశక్తి-టంగుటూరు

ఒకరి రక్తదానం.. మరొకరికి ప్రాణవాయువు అవుతుందని పేస్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ అన్నారు. మంగళవారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మద్దిశెట్టి శ్రీధర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, మెగా ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానం, కళాశాలలో మెగా ప్లాంటేషన్ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శ్రీధర్ పుట్టినరోజును పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు 100 మందికి పైగా రక్తదానం చేశారు. మెగా ప్లాంటేషన్‌లో భాగంగా కళాశాల ఆవరణ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, ఎఒ ఎం.రమణబాబు, డీన్ అఫ్ స్టూడెంట్స్ ఎఫైర్ ఆర్.వీరాంజనేయులు, హెల్త్ వాచ్ కమిటీ కో ఆర్డినేటర్ పి.బ్రహ్మం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మల్లికార్జునరావు, సురేష్, ఇందిర, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలపై ప్రజలకు సమాధానం చెప్పాలి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురం ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులు అవినీతి అక్రమాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సింది పోయి తమపై ఎదురు దాడితో ప్రయోజనం లేదని టిడిపి మండల అధ్యక్షుడు మీగడ ఓబుల్ రెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకేష్ ప్రజా యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో వైసిపి నాయకులు ఓర్చుకోలేక తమ నాయకుడు 10 శాతం కమిషన్ తీసుకున్నాడని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎవరూ కమిషన్ ఇచ్చారో నిరూపించాలన్నారు. జగనన్న ఇళ్లస్థలాల పేరుతో వైసిపి నాయకులు తోపు పోరంబోకు భూమిని 50 ఎకరాలు కబ్జా చేసిన విషయం ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుర్షూస్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముల్లా గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, టిడిపి పట్టణ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఖాశిం పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలనకు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కలిసి క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలనకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్, యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి కె.చెన్నయ్య అన్నారు. మంగళవారం యర్రగొండపాలెంలోని తహశీల్దార్ కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 21వ తేది వరకు ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ 2024 కార్యక్రమం కొనసాగుతుందన్నారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లే సమయంలో రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమన్వయంతో పారదర్శకంగా మార్పులు, చేర్పులు ప్రక్రియకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల అధికారి కె.రవీంద్రరెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, వైసిపి నాయకులు ఒంగోలు సుబ్బారెడ్డి, సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి దేవెండ్ల శ్రీనివాస్, జనసేన నాయకులు ఆకుల రమేష్, సిపిఎం నాయకులు టంగుటూరి సత్యనారాయణ, బీజేపి నాయకులు సూర్యనారాయణ, బిఎస్పి నాయకులు రాచీటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కొండపి : తప్పులు లేని ఓటరు జాబితా తయారీయే లక్ష్యమని డిప్యూటీ కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారి, కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇఆర్ఒ నారదముని తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారదముని మాట్లాడుతూ ఈనెల 21 నుంచి వచ్చే నెల 21 వరకూ బిఎల్ఓలు అన్నీ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు సర్వే చేయనున్నట్లు తెలిపారు. 1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండే వారికి ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆరు మండలాల తహశీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల

ధర్నాను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న తిరుపతిరావు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 31న విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతి రావు తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో గిద్దలూరు ఏరియా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట తిరుపతి రావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకం దారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులకు వినియోగించుకున్నట్లు తెలిపారు. గొర్రెల మేకల టీకాలు, మందులు కూడా సమయానికి రావడం లేదన్నారు. గొర్రెల సంఖ్యకు అనుగుణంగా టీకాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలె, మేకల పెంపకం దారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. వత్తిదారుల సంక్షేమం మరిచిపోయిందన్నారు. గత ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్ నిధులతో షెడ్లు ఏర్పా టుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఆ పథకాలన్ని ఎత్తివేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వత్తిరక్షణ ,వత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు సాధన కోసం ఈనెల 31న విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ధర్నాలో జిల్లాలోని గొర్రెల మేకల, పెంపకం దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశంలో జిల్లా నాయకులు కొత్తకోట పెద్దిరాజు, అల్లం రంగస్వామి పాల్గొన్నారు,

అవినీతి రుజువు చేస్తే రాజీనామా చేస్తా

- ఆరోపణలు రుజువు చేయకపోతే లోకేష్‌ను వదిలే ప్రసక్తే లేదు
- సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు వెల్లడి
- గ్రానైట్ పరిశ్రమలకు మేలు చేసింది జగనేనని స్పష్టం చేసిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సంతనూతలపాడు నియోజకవర్గంలో తాను రూ.100 కోట్లు అవినీతికి పాల్పడ్డానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని, ఆధారాలతో రుజువు చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని, ఆరోపణలు రుజువు చేయలేని పక్షంలో లోకేష్‌ను వదలే ప్రసక్తే లేదని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్ బాబు అన్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వైసిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేష్ చేస్తున్న ఆరోపణలు సహేతుకంగా లేవన్నారు. వైసిపి నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ పబ్లిసిటి చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఆయన పాదయాత్ర ముగిసే లోపు తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. లోకేష్ పాదయాత్ర ద్వారా ఏం ప్రజా సమస్యలు గుర్తించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరి పాలనలో ఏం అభివృద్ధి జరిగిందనే చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పాదయాత్ర పేరుతో దళితులు, బీసీలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలను టార్గెట్ చేస్తూ సవకబారు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం పూట పాదయాత్రలు చేస్తూ పాదయాత్రలకు ఉన్న ప్రాముఖ్యతను లోకేష్ దిగజార్చు తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమలకు మేలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గ్రానైట్ పరిశ్రమల సంక్షేమం కోసం విద్యుత్తు స్లాబ్ విధానం తీసుకొచ్చి అన్ని రకాల పరిశ్రమలకు ప్రభుత్వం మేలు చేసిందన్నారు. గ్రానైట్ పరిశ్రమలపై ఉన్న పెనాల్టీలను ఎత్తేసిన ఘనత కూడా వైసిపికే దక్కుతుందన్నారు. లోకేష్ పాదయాత్ర ప్రజా సమస్యలను తెలుసుకునేందుకా..? అధికార పార్టీ వాళ్లపై విమర్శలు చేయడానికా..? అని ఆయన ప్రశ్నించారు. లోకేష్, చంద్రబాబు ఎన్ని రకాల యాత్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఉద్ఘాటించారు. విలేకర్ల సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కార్యాలయాల ముట్టడి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాల యాలను ముట్టడించనున్నట్లు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సుబ్బారాయుడు, కొర్నెపాటి శ్రీనివాసరావు మంగళ వారం ఓ ప్రకటనలో కోరారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపల్ కార్మికులకు లక్ష రూపాయలు జీతం ఇచ్చినా తక్కువేనని, వారినందరిని పర్మినెంట్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. ఆందోళనలో భాగంగా ఈనెల 27న మున్సిపల్ కార్యాలయాల ముట్టడికి పిలుపు నిచ్చినట్లు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఆగష్టు1న అన్నీ కలెక్టర్ కార్యాల యాలు ముట్టడించాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, క్యాబ్ డ్రైవర్లకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని, కోవిడ్‌లో కాలంలో విధుల్లోకి తీసుకున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని, చనిపోయిన, ఆరోగ్యం బాగాలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.